# Pokiri - by Puri Jagannath

Back

| | |
|---|---|
| Year Released | : 2006 |
| Language | : Telugu |
| Actors | : Mahesh, Ileana, Prakash Raj |
| Music Director | : Mani Sharma |
| Director | : Puri Jagannath |
| Reviewer | : SKU |
| Related Pages | : మీ అభిప్రాయాలు రచ్చబండ లో తెలియచేయండి |

ఈ పేజీని పంపండి

నాకు మహేష్ అంటే ఇష్టం. ఈ విష్యం ముందే ఎందుకు చెప్తున్నానంటే, మళ్ళీ నా రివ్యూ చదివి, ఈవిడెవరో పక్కా మహేష్ A/C లా రాసింది రివ్యూ అని మీరెదో సూపర్ డిటెక్టీవ్ వైపు లో కనిపెట్టాసాను అని సంబరపడిపోకుండా ముందే చెప్పేస్తున్నాను. సరే, మహేష్ అంటే ఇష్టం కానీ, ఆయన కొత్త సినిమా డైరెక్టర్ పూరీ జగన్నాథ్ దర్శకత్వ ప్రతిభ అంటే సదభిప్రాయం లేదు. కారణం? "ఈడియట్" చిత్రం తరువాత వచ్చిన ఆయన చిత్రాలు అన్నీ అధోగమనాలే అని నా అభిప్రాయం. అన్నిటిలోకీ ధారుణమైన చిత్రహింస నాగర్జున తో వచ్చిన ఆయన చిత్రం "సూపర్". అంతటి నాశిరకమైన చిత్రం తీసిన దర్శకుడితో పని చేయటానికి మహేష్ ఎలా ఒప్పుకున్నారబ్బా అని బాధ పడ్డాను. మహేష్ కి వల్గారిటీ, అసంబద్ధమైన కథల విషయం లో ఈ "పోకిరి" మరో "నిజం" లేక "నాని" అనిపించింది. కానీ మొదటి నుండీ నచ్చిన విషయం చిత్ర కథానాయిక ఇలియానా. ఆమె చక్కటి కనుముక్కు తీరు తో స్పురద్రూపి అయిన మహేష్ కి చక్కటి జోడీ అని అనిపించింది. చిత్రం తాలూకు ఫొటోలు చూసాక నా ఊహే నిజమైంది. ఇంక సంగీతం, మణిశర్మ ఎప్పుడూ మహేష్ చిత్రాలకి చక్కటి



సంగీతం అందించారు. ఈ సారి కూడ నిరాశ పరచలేదు. మరి కొన్ని నిరుత్సాహపరిచే విషయాలు వున్నప్పటికీ, నా అభిమాన హీరో చిత్రం గా మహేష్ "పోకిరీ" చిత్రం నిన్న చూసాను. నా అభిప్రాయం? చదవండి!

ఉప కధ..

ఒక విషయం చెప్పాలి. నేను, వెళ్ళేసరికి (పార్కింగ్ సమస్య!) సినిమా మొదలైపోయింది. మరి ఏమన్నా కధ అయిపోతే ఏమో కాని, నేను చూసింది మాత్రం "జగడమే" పాట దగ్గరనుండి.

ఇప్పుడు అసలు కధ..

తనెంత వెధవో (క్షమించాలి!) తనకే తెలీదు అని చెప్పుకునే ఓ పోకిరీ, అదే పండు (మహేష్) కధే ఈ "పోకిరీ". డబ్బు తీసుకొని మాఫియా పనులు చేస్తూవుంటారు. వుండటానికి వెనుక ఒక గాంగ్ వున్నా వాళ్ళు ఎవరూ ఈయన కార్యకలాపాలలో పాల్గొన్నట్టు కనిపించరు. వాళ్ళు చేసేది కేవలం నాయికా నాయకులని కలిపే ప్రయత్నాలే! ఈ గాంగ్ లో ఒకరి తండ్రి నాజర్. ఆయన ఒక ఏరోబిక్స్ స్కూల్ నడుపుతూ వుంటారు, దానిలో instructor శృతి (ఇలియానా). మొదటి చూపు లోనే మనసు పారేసుకుంటారు ఆమె పైన ఈ పండు. శృతి తండ్రి పోయాక, మగదిక్కులేని సంసారాన్ని ఉద్యోగం చేస్తూ పోషిస్తూవుంటారు. మాఫియా దగ్గర నుండి పోలీసులు వరకు అందరూ ఆమెకి దాసోహం! అదే, ఒక కరప్ట్ పోలీస్ పశుపతి (ఆశీష్ విద్యార్థి), ఇంటి పైన వుండే Software Professional బ్రహ్మం (బ్రహ్మానందం) వచ్చి ఆమెని వళ్ళంతా తడిమేస్తూ మరీ వేధిస్తూవుంటారు! (ఏమిటో మన ఆంధ్రప్రదేశ్ మరీ ఇలా ధారుణమైపోయిందా?! ఒకచోట హీరో కూడా ఆమె ఎవరో తెలీకుండా ఆమెని పట్టుకొని ఆమె వేసుకున్న షర్ట్ మీద వున్న రాతలు చదువుతారు!) రకరకాల సంఘటనల ద్వారా వారి మధ్య పరిచయం ప్రేమ గా మారుతుంది. కానీ, తన వృత్తి వలన ఆమెకి దూరంగా వుండటానికి ప్రయత్నిస్తారు పండు. అవేమీ పట్టని ఆమె అతను చేసే హత్యలకి ఏడుస్తూనే, "వాళ్ళకన్నా నువ్వంటేనే ఎక్కువ భయం వేస్తోంది, కానీ నాకు నువ్వు కావాలి" అనే మొండి, confused ప్రేమ ఆమెది! ఇది ఒక కధ. ఇంక రెండో కధ, మన పండు గారి పోకిరీ తనం వెనుక కధ. అదేమయ్యా అంటే, ఆయన అసలు కి పోలీసులకి ఇవ్వదగ్గ మెడల్స్ అన్నీ సంపాదించేసి, ప్రస్తుతం వ్యవసాయం చేస్తున్న అండర్ కవర్ పోలీస్! వస్తున్నా.. వ్యవసాయం అంటే, సమాజం లో కలుపు మొక్కలు గా వున్న మాఫియాని రూపుమాపే పనిట!! ఈ విషయం అనుకోని పరిస్థితుల్లో మాఫియా లీడర్ కి తెలుస్తుంది. ఆ పెద్ద తలకాయ జోకర్ మాదిరి ప్రవర్తించే ఆలీ (ప్రకాష్ రాజ్). తమ మధ్య వుంటూ తమ సీక్రెట్స్ తెలుసుకున్నది ఒక పోలీస్ అని తెలిసాక వాళ్ళు ఊరుకుంటారా? ఏం చేసారు? తెలుసుకోవటానికి "పోకిరీ" చిత్రం చూడండి.

నటన..

మహేష్ నటన "అతడు" లో చూసినప్పుడు సీరియస్‌నెస్ కొంచెం ఎక్కువ అయింది అనిపించింది. కానీ ఈ చిత్రం లో అల్లరి చిల్లర గా కనిపించే యువకుడి పాత్ర. "అతడు" లో మాదిరి మూతి బిడాయించుకునే టైపు పాత్ర కాదు. చాలా refreshing గా వుంది ఆయన అలా free గా నటిస్తే!

కొంచెం కలర్ ఫుల్ డ్రస్ లతో, కొత్త hair style తో, ఒళ్ళు చేసి చూడటానికి కూడా బాగున్నారు. పాత్ర కి సరిగా సరిపోయారు. ఆయన తెరపైన వున్నంత సేపూ చూపులని కట్టేయగల మాగ్నెటిజం వుంది ఆయనలో. అయినప్పటికీ, తన ఉనికి ని చాటుకోగల అందం వున్న నాయిక ఇలియానా. చెప్పానుకదా, ఇద్దరి జోడీ బాగుంది అని, తెరపై వారి జంట కన్నుల పంట. అమె నటన కూడా బానే చేసారు. ఇతర పాత్రల్లో, శియాజీ శిండే నటన బాగున్నప్పటికీ, ఆయన అలా తెలుగు ని ఖూనీ చేస్తుంటే వినటానికి ఇబ్బంది వేసింది. పశుపతి గా ఆశీష్ విధ్యార్థి రొటీన్ నటన. ప్రకాష్ రాజ్ కి కొత్తగా చేయటానికి పెద్దగా ఏమి లేదు. విలన్ గాంగ్ లో అమ్మాయి ఎవరో ఆమె చూడటానికి బాగున్నారు. ఫైట్ ఒకటి బానే చేసారు. బ్రహ్మానందం, ఆలీ, వేణు మాధవ్ ల హాస్యం విసిగిస్తుంది.

దర్శకత్వం..

ముందే చెప్పాను కదా, నాకు పూరీ జగన్నాథ్ దర్శకత్వం అంటే మంచి అభిప్రాయం లేదు అని! ఈ చిత్రం లో కూడా ఏంటో ఆ ఫైట్లూ, అర్థం లేని హింస చూస్తే వికారం పుట్టింది. ముఖ్యం గా శృతి, పండు ల మీద దాడి జరిగినప్పుడు ఫైట్ చాలా రోత పుట్టించే విధం గా వుంది. హాల్ లో ఎంతో మంది కుటుంబాలతో వచ్చారు. వారిలో చిన్న పిల్లలు ఎంతో మంది వున్నారు. వాళ్ళని వాళ్ళ తలితండ్రులు సినిమా కి తీసుకువచ్చేముందు అసలు చినిమా గురించి వచ్చిన రివ్యూలు చూడరా?! అనిపించింది. కొన్ని అభ్యంతరకరమైన డైలాగులు సైలెంట్ చేసేస్తారని ముందే ఊహించినట్టున్నారు, మనం ఎక్కడ వాళ్ళు పలికే ముక్కలు మిస్ అవుతామో అన్నట్టు చేతులతో, హావభావాలతో వాళ్ళు పలుకుతున్న బూతులు నటింపచేసారు. అందువలన, ఆ మాటలు సైలెంట్ చేసినప్పటికీ, ఇంకా అదే జుగుప్స కలుగుతుంది తెరపై నటుల నటన చూస్తే. ఆయన దర్శకత్వం గురించి మంచి ముక్కలు ఏమన్నా చెప్పాలంటే, మహేష్ పాత్ర ని బాగా రూపొందించారు. (అది ఏదో ఇంగ్లీష్ సినిమా కాపీ అని విన్నా అది వేరే విషయం!) ఆయనకి రాసిన one-liners సందర్భోచితం గా, బాగున్నాయి. చిత్రం మొత్తం కలర్ ఫుల్ గా వుండేలా జాగర్త పడ్డారు.

సంగీతం..

పాటలు అన్నిటిలో, నాకు బాగా నచ్చిన పాట "జగడమే" ఈ పాట నేను సీట్ వెతుక్కునే హడావిడి లో ఎవరన్నా నన్ను తిట్టుకుంటారెమో అడ్డం వున్నా అని భయం తో సరిగా చూడలేదు. (దీనికోసం మరొక్కసారి చూడాలేమో!) "గల గల పారుతున్న" పాట చాలా కలర్ ఫుల్ గా చిత్రీకరించారు. "చూడొద్దంటున్నా" ఏమిటో నాకు చిత్రీకరణ అంత నచ్చలేదు. పాట మాత్రం చాలా ఇష్టం. మిగిలిన పాటలు, ఇంట్లో చూస్తే FF చేసేయదగ్గవి, హాల్ లో చూస్తే, cell phone లో Missed calls చెక్ చేసుకొనే అవకాశం ఇచ్చేవి!

మహేష్ అభిమాని ని కనుక నాకు నచ్చింది. అయినప్పటికీ, violence, కొన్ని చోట్ల వున్న వల్గారిటీ వలన కొంచెం బాధ కూడా వేసింది. వాటితో మీకు బాధ లేకపోతే తెగ నచ్చేస్తుంది, లేకపోతే, ఒకసారి చూడొచ్చు. కానీ, దయచేసి, పిల్లలకి ఇలాంటి చిత్రాలు ఇప్పటి నుండీ చూపించకండి! మీరు "సూపర్" చూసి వుంటే, అది పెద్ద వల్గర్ చిత్రం కాదు అని మీకు అనిపిస్తే, దానితో పోల్చినప్పుడు

ఇది ఒక "డీసెంట్ ఫేమిలీ ఏంటర్‌టైనర్"!